RNI No - APTEL/2022/81596

# జనోదయ

janodaya

కరీంనగర్ గురువారం 19.02.2026 సంపుటి : 03 సంచిక :76 పేజీలు : 08 వెల : రూ.5

తెలుగు దినపత్రిక

Karimnagar Thursday 19.02.2026 Volume: 03 Issue 76 Pages 08 Cost 5/

## దూబే ధమాకా

- అర్ధసెంచరీతో విజృంభణ
- రాణించిన వరుణ్ చక్రవర్తి
- నెదర్లాండ్స్‌పై భారత్ విజయం


4లో..

## తక్షణమే రిటైర్మెంట్ బెనిఫిట్స్ చెల్లించాలి

సమగ్ర ఆరోగ్య పథకాన్ని వెంటనే అమలు చేయాలి

తెలంగాణ ఆల్ పెన్షనర్స్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ డిమాండ్


4లో..

రిటైర్మెంట్ బెనిఫిట్స్ వెంటనే చెల్లించాలని తెలంగాణ ఆల్ పెన్షనర్స్ రిటైర్డ్ పర్సన్స్ అసోసి యేషన్ ఆధ్వర్యంలో బుధవారం ఇందిరా పార్కు వద్ద మహా ధర్నా జరిగింది. మాజీ ఎమ్మెల్సీ నర్సిరెడ్డి, టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు చావ రవి, టీజీఈ జేఏసీ అధ్యక్షుడు మారెం జగదీశ్వర్, ప్రధాన కార్యదర్శి ఏలూరి శ్రీనివాసరావు, ఆల్‌ఇం డియా ఈపీఎఫ్ పెన్షనర్స్ అసోసియేషన్ చైర్మన్ ఎంఎస్ రెడపాల్గొని మాట్లాడారు.

## మిడ్‌మానేరు నీళ్లపైనే చి‘వరి’ ఆశ

మిడ్ మానేరు డ్యామ్ నిండా నీళ్లు

నీళ్లు వస్తాయనే ఆశతో యాసంగిలో వరి నాట్లు

పచ్చబడ్డ వేల ఎకరాల వరి పొలాలు

బావుల నీళ్లతో ఇప్పటి వరకు పొలాలకు పారకం

ఇప్పుడు చెరువుల్లో,బావుల్లో అడుగంటిప నీళ్లు

ఇక మిడ్ మానేర్ డ్యామ్ కాలువ నీళ్లు వస్తేనే పంటలు చేతికొచ్చేది

ప్రభుత్వం పట్టించుకునేనా?


6లో..

బొమ్మనపల్లి ఎల్లమ్మ గుడి దగ్గర డ్యామ్ కాలువలో “మేట వేసిన, కూడినపూడిక తొలగింపు పనులు పూర్తయినందున వెంటనే మిడ్ మానేర్ డ్యామ్ నీళ్లను సరఫరా చేసి సైదాపూర్ మండల గ్రామాల్లోని వరి పంట పొలాలకు నీరందించి ఆదుకోవాలని కోరుతున్నారు.

రైతులు వరి పంటలు పండిస్తేనే అన్నం తింటాము.మనుషులు జీవించడానికి ప్రతి రోజు అన్నం తినాలి. మనం తినే మరబియ్యాన్ని (మిల్లింగ్ రైస్)ఇచ్చే వరి పంటకు రోజు నీళ్లు కావాలి.గతంలో బావులు, బోరులు, చెరువుల నీళ్లతో వెసులుబాటును బట్టి పరిమితంగా వరి సాగు అయ్యేది.నీటి ప్రాజెక్టుల కాలువల నీళ్లు అందుబా టులోకి వచ్చిన తర్వాత వరి పంట సాగు పెరిగింది. హుస్నాబాద్ శాసనసభ, కరీంనగర్ లోక సభ నియోజక వర్గాలలోని సైదాపూర్‌మండల గ్రామాల రైతులు కూడా”మిడ్ మానేరు నీళ్లు” వస్తాయనే ఆశతో యాసంగిలో (రబీలో) వరి నాట్లు వేసినారు. మిడ్ మానేరు డ్యామ్ నిండా నీళ్లు కూడా ఉన్నవి.దానితో మిడ్ మానేర్ నీళ్లతో వరి పంటలు పండుతాయని రైతులు సంతోషంగా వరి నాట్లు వేశారు.ఇప్పటికే వేల ఎకరాల వరి పొలాలు పచ్చబడ్డవి. కలుపు కూడా తీశారు. చెరువు లు,బావుల నీళ్లతో ఇప్పటి వరకు గెంటుకుని వచ్చారు.ఇప్పుడు చెరువుల్లో , బావుల్లో నీళ్లు దగ్గర బడ్డాయి.బావుల్లో నీళ్ల ఊట తగ్గింది.ఇక మిడ్ మానేర్ డ్యామ్ కాలువ నీళ్లు వస్తేనే మా వరి పొలాలు చేతికి వస్తాయని రైతులు ఎదురు చూస్తున్నారు.

## బాల్క సుమన్ అరెస్ట్

14 రోజులు రిమాండ్

ఆదిలాబాద్ జైలుకు తరలింపు

క్యాతనపల్లిలో హై టెన్షన్


4లో..

చెన్నూర్ నియోజకవర్గంలోని క్యాతన్‌పల్లిలో జరిగిన ఘటనలో అరెస్టైన మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్‌కు కోర్టు రిమాండ్ విధించింది. 14 రోజులు అనగా.. మార్చి 3 వరకు ఆయనకు రిమాండ్ విధిస్తున్నట్లు గురువారం మంచిర్యాల కోర్టు వెల్లడించింది.

## మహిళ చెస్ట్‌పై తాకడం, దుస్తులు లాగడం అత్యాచారమే

సుప్రీంకోర్టు


4లో..







## రాజ్యసభ ఎన్నికలకు షెడ్యూల్

- 37 రాజ్యసభ సీట్ల కోసం మార్చి 16న ఎన్నికలు
- తెలంగాణ నుంచి కేఆర్ సురేశ్ రెడ్డి, అభిషేక్ మను సింఘ్వీ స్థానాలు ఖాళీ
- ఫిబ్రవరి 26వ తేదీన నోటిఫికేషన్ రిలీజ్
- మార్చి 5 వరకు నామినేషన్లు దాఖలుకు ఛాన్స్
- మార్చి 9వ వరకు దరఖాస్తులు విత్‌డ్రాకు అవకాశం
- 16వ తేదీన ఉదయం 9 నుంచి సాయంత్రం 4 వరకు ఓటింగ్
- ఆ రోజే సాయంత్రం 6 గంటల తర్వాత ఓట్ల లెక్కింపు

2లో..

ఖాళీ కాబోతున్న రాజ్యసభ సీట్లకు ఎన్నికలు నిర్వహించనున్నారు. మొత్తం పది రాష్ట్రాల్లో సుమారు 37 రాజ్యసభ స్థానాలు ఖాళీ కాబోతున్నా యి. ఆ స్థానాలను భర్తీ చేసేందుకు కేంద్ర ఎన్నికల సంఘం మార్చి 16వ తేదీన ఎన్నికలు నిర్వహించనున్నది. తెలంగాణ నుంచి కేఆర్ సురేశ్ రెడ్డి, డాక్టర్ అభిషేక్ మను సింఘ్వీ స్థానాలు ఖాళీ కానున్నాయి.

# రాజ్యసభ ఎన్నికలకు షెడ్యూల్

- 37 రాజ్యసభ సీట్ల కోసం మార్చి 16న ఎన్నికలు
- తెలంగాణ నుంచి కేఆర్ సురేశ్ రెడ్డి, అభిషేక్ మను సింఘ్వీ స్థానాలు ఖాళీ
- ఫిబ్రవరి 26వ తేదీన నోటిఫికేషన్ రిలీజ్
- మార్చి 5 వరకు నామినేషన్లు దాఖలుకు ఛాన్స్
- మార్చి 9వ వరకు దరఖాస్తులు విత్‌డ్రాకు అవకాశం
- 16వ తేదీన ఉదయం 9 నుంచి సాయంత్రం 4 వరకు ఓటింగ్
- ఆ రోజే సాయంత్రం 6 గంటల తర్వాత ఓట్ల లెక్కింపు

**ఖాళీ కాబోతున్న రాజ్యసభ సీట్లకు ఎన్నికలు నిర్వహించనున్నారు. మొత్తం పది రాష్ట్రాల్లో సుమారు 37 రాజ్యసభ స్థానాలు ఖాళీ కాబోతున్నా యి. ఆ స్థానాలను భర్తీ చేసేందుకు కేంద్ర ఎన్నికల సంఘం మార్చి 16వ తేదీన ఎన్నికలు నిర్వహించనున్నది. తెలంగాణ నుంచి కేఆర్ సురేశ్ రెడ్డి, డాక్టర్ అభిషేక్ మను సింఘ్వీ స్థానాలు ఖాళీ కానున్నాయి.**

**న్యూఢిల్లీ:** ఖాళీ కాబోతున్న రాజ్యసభ సీట్లకు ఎన్నికలు నిర్వహించనున్నారు. మొత్తం పది రాష్ట్రాల్లో సుమారు 37 రాజ్యసభ స్థానాలు ఖాళీ కాబోతున్నా యి. ఆ స్థానాలను భర్తీ చేసేందుకు కేంద్ర ఎన్నికల సంఘం మార్చి 16వ తేదీన ఎన్నికలు నిర్వహించనున్నది. తెలంగాణ నుంచి కేఆర్ సురేశ్ రెడ్డి, డాక్టర్ అభిషేక్ మను సింఘ్వీ స్థానాలు ఖాళీ కానున్నాయి. ఏప్రిల్ 9వ తేదీన ఆ ఇద్దరి పదవీకాలం ముగియనున్నది. ఇక మహారాష్ట్ర నుంచి అత్యధికంగా ఏడు మంది రాజ్యసభ ఎంపీలు తమ పదవీకాలాన్ని ఏప్రిల్ 2వ తేదీన పూర్తి చేసుకోనున్నారు. దీంతో ఆ రాష్ట్రానికి చెందిన ఆ ఏడు స్థానాలకు కూడా ఎన్నికలు నిర్వహించనున్నారు. ఒడిశాలో నలుగురు , తమిళనాడులో ఆరుగురు, బెంగాల్‌లో అయిదుగురు, అస్సాంలో ముగ్గురు , బీహార్‌లో అయిదుగురు, చత్తీస్‌ఘడ్, హర్యానాల్లో ఇద్దరేసి, హిమాచల్ ప్రదేశ్‌లో ఒకరి సీటు కోసం ఎన్నికలు నిర్వహించనున్నారు. 37 మంది రాజ్యసభ సభ్యులు ఏప్రిల్‌లో రిటైర్ కానున్నారని, వారి స్థానాలకు ఎన్నికలు నిర్వహించనున్నట్లు ఎన్నికల సంఘం ఇవాళ తన మీడియా ప్రకటన లో పేర్కొన్నది. ఎన్నికల షెడ్యూల్‌కు చెందిన నోటిఫికేషన్ ఫిబ్రవరి 26వ తేదీన రిలీజ్ చేయను న్నారు. మార్చి 5



వరకు నామినేషన్లు దాఖలు చేయవచ్చు. మార్చి 9వ వరకు దరఖాస్తులు విత్‌డ్రా చేసుకోవచ్చు. 16వ తేదీన ఉదయం 9 నుంచి సాయంత్రం 4 వరకు ఓటింగ్ జరుగుతుంది. ఆ రోజే సాయంత్రం 6 గంటల తర్వాత ఓట్ల లెక్కింపు ప్రక్రియ ఉంటుంది.

# బుగ్గలో చెత్త తొలగింపు



**జనోదయ,బెల్లంపల్లి, ఫిబ్రవరి 18:**

బెల్లంపల్లి మండలంలోని కన్నాల గ్రామపంచాయతీ పరిధిలో గల శ్రీ బుగ్గ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం వద్ద మూడు రోజులపాటు జరిగిన శివరాత్రి జాతర ఉత్సవాలు ముగిసిన అనంతరం పారిశుద్ధ్య కార్మికులు చెత్త తొలగింపు కార్యక్రమంలో నిమగ్నమయ్యారు. ఈనెల 16న బుగ్గ అటవీ ప్రాంతంలో మహా శివరాత్రి వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. మహారాష్ట్ర, చత్తీస్ ఘడ్ రాష్ట్రాలతో పాటు ఉమ్మడి కరీంనగర్, వరంగల్, ఆదిలాబాద్, రంగారెడ్డి జిల్లాల నుండి దాదాపు రెండు లక్షలకు పైగా భక్తులు పాల్గొన్నారు. మూడు రోజులపాటు బుగ్గ ప్రాంతం భక్తులతో రద్దీగా మారడంతో అటవీ ప్రాంతంలో ప్లాస్టిక్ వ్యర్థాలు పెద్ద ఎత్తున పేరుకుపోయాయి. బుగ్గ గూడెం, గొండుగూడెం, అంకుశం అటవీ మార్గాల్లో బోనాలు సమర్పించి వనభోజనాల అనంతరం భక్తులు ప్లాస్టిక్ వ్యర్థాలు వదిలేసి వెళ్లారు. పెద్ద ఎత్తు న భక్తులు రావడం తో ఈసారి (ప్లాస్టిక్ వ్యర్థాలు) చెత్తను తొల గించేందుకు ఉత్సవ కమిటీ సభ్యులు చర్యలు చేపట్టారు. అటవీ ప్రాంతంలో పేరుకుపోయిన చెత్త నిలువలను తొలగించేందుకు మరో వారం రోజులు పడుతుందని బుగ్గ జాతర ఉత్సవ కమిటీ చైర్మన్ దూడం మహేష్ తెలిపారు. బుగ్గ గూడెం, కన్నాల, తాండూర్ గ్రామపంచాయతీ కార్యదర్శుల ఆధ్వర్యంలో పారిశుద్ధ్య సిబ్బంది చెత్తను డంపింగ్ యార్డ్‌లకు తరలించే పనులను చేపడుతున్నారు.

# పాత్రికేయంలో బూతుకు స్థానం ఉందా?

## వార్తలుగా ప్రచురించవచ్చా?




కే.ఆర్ 'శైలి' పాత్రికేయ పాఠశాల
పాఠం 19.02.2026

ప్రజలకు,ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటూ ఆయా సమాచారాలను చేరవేయడమే మీడియా ప్రధాన బాధ్యత. మరి ఎలాంటి సమాచారాన్ని చేరవేయాలన్నదే ముఖ్యం.ఒకప్పుడు మనిషిని కుక్క కరిస్తే వార్త కాదు..కుక్కే మనిషిని కరిస్తే వార్త అనే నానుడి ఉండేది. అంటే దీనర్థం ప్రత్యేకత అని అర్థం. అత్యంత సాధారణ విషయాల కన్నా ప్రత్యేకత ఉన్న విషయాలకే ప్రాధాన్యత ఇచ్చేవారన్నమాట. కానీ నేడు ప్రపంచం మారింది.మొత్తం డిజిటల్ యుగం నడుస్తోంది. ఈ పరిస్థితుల్లో నిత్యం సమాజంలో నెలకొన్న ప్రతీ అంశం వార్తలుగా దర్శనమిస్తున్నాయి. చివరికి ఒక వ్యక్తి రోజువారి దైనందిక జీవితంలో జరిగే ప్రతీ విషయాన్ని సమాజంతో పంచుకుంటున్నారు. ఈ పరిస్థితి ఒకింత ఆశ్చర్యం కల్గించేదే అయినా అంతిమంగా ఏది వార్త? అనే విషయాన్ని గమనించి గుర్తించడంలోనే ఒక విలేకరి ప్రతిభకు నిదర్శనంగా ఉంటుంది.రోజూ సమాజంలో మన చుట్టుపక్కల ఎన్నో పరిణామాలు చోటుచేసుకుంటూనే ఉంటాయి.అలా జరిగే పరిణాల్లో ఏది ప్రజాప్రయోజనం? ఏది స్వప్రయోజనం? అనే అంశం మీద వార్తని గుర్తించవచ్చు. ఒక వ్యక్తో నేతనో దైవదర్శనం చేసుకుంటే అది స్వప్రయోజనమే..అది ఎంతమాత్రం ప్రజాప్రయోజనం కాదు. కానీ ఇటీవల చాలామంది పాత్రికేయులు ఓ నేతనో లేక ఓ ప్రముఖుడో దైవదర్శనం చేసుకుంటే దాన్ని వార్తగా పరిగణిస్తున్నారు. ఇక ఒక వ్యక్తో లేక నేతనో లేక ప్రముఖుడో ఎవరైనా సరే 'చలికి అల్లాడుతున్న అభాగ్యులకు దుప్పట్లో లేక రగ్గులను పంపిణీ చేస్తే అది ఖచ్చితంగా ప్రజా ప్రయోజనమే' ఈ విషయాన్ని వార్తగా పరిగణించాల్సిందే.అదేవిధంగా ఒక వ్యాపారస్తుడు తన వ్యాపారాభివృద్ధికి ఏదైనా షాప్‌ని ప్రారంభించారనుకుందాం..ఆ విషయాన్ని వార్తగా పరిగణించాలా? లేదా? అనే సందేహం ఉంటుంది. అయితే ఈ పరిస్థితుల్లో రెండు రకాలుంటాయి. ఒకటి ప్రారంభించే షాప్ విషయంలో కేవలం లాభాపేక్ష ఉంటే అది ప్రజాప్రయోజనం ఎంత మాత్రం కాదు. ఇక రెండోది.. ఉదాహరణకు ప్రజలకు ఉపయోగపడే మీ సేవ..లేదా విద్యుత్ బిల్లులు చెల్లింపులు లేక సబ్సిడీపై విత్తనాలు అందించే షాప్‌ని ప్రారంభిస్తే ఇందులో వ్యాపార ప్రయోజనాలున్నా..ప్రజలకు తమ దగ్గరలో సేవలు అందించే కార్యక్రమం కావున అది ముమ్మాటికి ప్రజాప్రయోజనం కిందనే పరిగణించి వార్తగా పరిగణించాలి.

**ఒక విషయాన్ని వార్తగా పరిగణించే విషయంలో అనేక అంశాలు దోహదపడుతుంటాయి.. ఉదాహరణకు..**

ప్రజాప్రయోజనం..ప్రజలకు ఖచ్చితంగా చేరాల్సిన సమాచారం..సంఘటనలు..వైవిధ్యం..రాజకీయ, సామాజిక,ఆర్థిక,సాంఘీక పరిణామాలు..ప్రభుత్వ కార్యక్రమాలు ..ఇలా అనేక అంశాలలోని ముఖ్య ఘట్టాలను వార్తలుగా గుర్తించాలి. వార్తని పరిగణలోకి తీసుకునే సందర్భంలో కొన్ని విషయాలను గమనంలోకి తీసుకోవాలి..తాజాదనం ముఖ్యమైనది..వార్తలు తాజా తాజాగా ఉండాలి..అప్పుడే దొరికిన తాజా చేపల మాదిరిగా ఉండాలి. కాలాతీతం అయితే చేపలు కుల్లిపోయి తినడానికి పనికిరానట్లే కాలాతీతం అయిన వార్తల పరిస్థితి కూడా అంతే వాటిని చదివే విషయంలో పాఠకులు పట్టించుకోరు. అదేవిధగా వార్తల్లో విశ్వసనీయత ముఖ్యం. ఒక రోడ్డు ప్రమాదంలో 20 మంది మృతిచెందితే సేకరించే సమాచారంలో ఎలాంటి తేడా ఉండరాదు.విశ్వసనీయత లేని వార్తలను అందించే మీడియాలు కాలక్రమంలో ప్రజల విశ్వసనీయతను కోల్పోతాయి.అదేవిధంగా వార్తలను సమాజానికి అందించే క్రమంలో మనం వాడే భాష సమాజం మీద తప్పక ఉంటుంది. అందుకే ఒక్కటంటే ఒక్క అసభ్యపదజాలం కానీ లేక బూతర్థం లేక తప్పుడు సమాచారం కానీ ఇవ్వరాదు.ఉదాహరణకు ఒక ప్రతిపక్ష నేత ఓ సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి లేదా మరెవరినో తీవ్రంగా అసభ్య పదజాలంతో దూషించారనుకుంటే ఆయన మాట్లాడిన అసభ్య పదజాలం లేదా వ్యాఖ్యలను పాత్రికేయులు వార్త అంటూ యథాతథంగా అందించాలా ? లేక విశాల సమాజ ప్రయోజన దృష్ట్యా ఆ నేత మాటలను పక్కకు పడేయాలా? అనే సందేహం పలువురిలో ఉన్నది. అయితే విశాల సమాజ ప్రయోజనాల దృష్ట్యా సదరు నేత మాట్లాడిన అసభ్యపదజాలాన్ని ఎడిటింగ్ చేసి ఇలా ప్రచురించాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది. ' ఆదివారం హైదరాబాద్‌లో నిర్వహించిన సమావేశంలో ప్రతిపక్షనేత మాట్లాడుతూ..రాష్ట్ర ముఖ్యమంత్రిపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.ఒక దశలో ప్రభుత్వ పాలనపై పరుషపదజాలాన్ని కూడా వాడారు.రాయలేని భాషలో తిట్లదండకాన్ని అందుకున్నారు' అని కూడా రాయవచ్చు. అంతే తప్ప సంచలనం కోసమో లేక రేటింగ్స్, వీక్షకుల కోసమే సదరు ప్రతిపక్ష నేత వాడిని అసభ్య పదజాలాన్ని యథాతథంగా బ్రేకింగ్..బ్రేకింగ్ అంటూ ఇవ్వడం నిజంగా సమాజానికి చెడు చేసేదే.ఈ విషయాన్ని పాత్రికేయ వృత్తిలో కొనసాగేవారంతా ఖచ్చితంగా గుర్తించాల్సిన అవసరం ఉన్నది.ఇక పరిశోధనాత్మక పాత్రికేయం పేరిట వ్యక్తులను, వ్యవస్థలను టార్గెట్ చేయకుండా సమాజహితం కోరే పరిశోధనాత్మక పాత్రికేయాన్ని చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది.ఉదాహరణకు ఒక వ్యక్తి నిర్మించే అనుమతులు లేని కట్టడం మీద పదేపదే వార్తలను రాయడం కన్నా ప్రజలకు తాగునీరు లేదా సాగు నీరు అందించే చెరువులు లేదా కుంటలు ఆక్రమించుకుని ఎలాంటి అనుమతులు లేకుండా నిర్మితిమవుతున్న అక్రమ కట్టడాలు లేదా కాలుష్యాల మీద వార్తలను ప్రచురిస్తే అందులో విశాల సమాజ ప్రయోజనం ఉంది కావున అలాంటి వార్తలను పరిగణలోకి తీసుకుని తప్పిదాలపై ప్రభుత్వం చర్యలు తీసుకునే అవకాశం ఉంటుంది. అలాగే వేలాది మంది ప్రజలకు మేలు చేసిన వార్తగా పాఠకులు గుర్తించడంతో ఆ వార్తను ప్రచురించిన మీడియా సంస్థ గౌరవం మరింత ఇనుమడిస్తుంది. అదే విధంగా విలేకరులు సేకరించే వార్తలు లేదా కథనాలు ప్రభుత్వాలకు మేలుకొల్పుగా ఉండాలి. ఉదాహరణకు..జూన్ రెండోవారంలో పాఠశాలలు పున:ప్రారంభం అవుతాయి. దాదాపు 45 రోజులు పాఠశాలలకు సెలవు దినాలు ఉండటంతో చాలా ప్రభుత్వ పాఠశాలల్లో సరియైన నిర్వహణ లేకనో మరేదో కారణంతోనే తరగతుల గదుల ప్రాంగణంలో పిచ్చిమొక్కలు మొలిచి విష సర్పాలు,పురుగులు తరగతి గదుల్లో విద్యార్థులు కూర్చునే బెంచీల కిందనో మూత్రశాలల్లోనే చేరి ఉంటాయి. ఈ విషయంలో ఒకటికి రెండుసార్లు పాఠశాల సిబ్బంది గమనించి పరిసరాలను శుభ్రం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది. అయితే కొంతమంది సిబ్బంది నిర్లక్ష్యంతో పాఠశాల ఆవరణాలను తగిన రీతిలో శుభ్రం చేయక పోవడంతో ప్రతి యేడు చిన్నారులు ఎక్కడో ఓ చోట విషసర్పాలు,పురుగుల బారిన పడి మృత్యువాతపడుతున్నారు. అదేవిధంగా వేసవి సెలవుల్లో విద్యార్థులు ఈత సరాదాతో మృత్యువాత పడుతున్నారు.సంక్రాంతి సెలవుల్లో పతంగుల సరదాతో ఎందరో చిన్నారులు ప్రమాదాలకు బలవుతున్నారు. ఇలాంటి విషయాలు ఎన్నో ఉన్నాయి. ఈ విషయాలన్నింటిపై విలేకర్లు మేల్కొలుపు వార్తలను, కథనాలను ప్రచురితం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది. జరగబోయే ప్రమాదాలపై ప్రతి విలేకరి విస్తృతంగా ఆయా అంశాల మీద ప్రజల్లో,ప్రభుత్వంలో అవగాహన కల్పించే విధంగా వార్తలను ప్రచురిస్తే ప్రమాదాలను అరికట్టగలిగే అవకాశం ఉంటుంది.అదేవిధంగా సీజనల్‌గా వార్తలను గమనించాల్సిన అవసరం ఉన్నది. ఎప్పటికప్పుడు వాతావరణ సమాచారాన్ని అందిస్తే ఎంతో శ్రమకోర్చి సాగు చేస్తున్న వ్యవసాయదారులు తమ వ్యవసాయ సాగు పద్ధతుల్లో కావాల్సిన మార్పులు చేర్పులు చేసుకునే అవకాశం ఉన్నది. అదేవిధంగా ఖరీఫ్, రబీ సీజన్‌లలో రైతులకు ఉపయోగపడే సమాచారాన్ని అంటే సబ్సిడీ విత్తనాలు..నకిలీ విత్తనాలు.. క్రిమిసంహారక మందులు..ఎరువులు..వాతావరణ సమాచారం..ధాన్యం కొనుగోళ్లు ఇలా అనేక అంశాల మీద వారికి తగిన విధంగా అవగాహన కల్పించే విధంగా వార్తలను సేకరించాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది. అలాగే వర్షాకాలం ప్రారంభం సమయంలో దోమల బెడదతో అనేక వ్యాధులతో ప్రజలు అగచాట్లు పడుతుంటారు.వివిధ రకాల ప్రాణాంతక వ్యాధులతో మృత్యువాతపడుతుంటారు.ఈ పరిస్థితులపై ప్రజలు,ప్రభుత్వాలకు దిక్సూచిగా ఉండే వార్తలను పరిగణలోకి తీసుకోవాలి.అదేవిధంగా పట్టణాల్లో మ్యాన్‌హోల్స్ ప్రమదాలు ఎన్నో జరుగుతున్నాయి. ఇలాంటి ఘటనలపై హెచ్చరికలతో కూడిని వార్తలను విలేకర్లు తమ ప్రాధాన్యతగా గమనంలోకి తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది. ఇలా అనేక అంశాలు వార్తల సేకరణ మీద ప్రభావం చూపెడతాయి. విశాలమైన సమాజంలో ఏది వార్త ? ఏది వార్త కాదు? అనే సూక్ష్మాన్ని అర్థం చేసుకోవాలంటే అంతిమంగా ప్రజాప్రయోజనానికే మొదటి ప్రాధాన్యత ఇవ్వడమే జర్నలిం అనే పదానికి అర్థంగా చెప్పవచ్చు.


**మానసాని కృష్ణారెడ్డి**
**9618616110**
**8074124190**


**పరిశోధనాత్మక పాత్రికేయం పేరిట వ్యక్తులను, వ్యవస్థలను టార్గెట్ చేయకుండా సమాజహితం కోరే పరిశోధనాత్మక పాత్రికేయాన్ని చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది.**




జనోదయ



# 'ఆర్తి'కి అక్షర రూపం

# బైరెడ్డి కృష్ణారెడ్డి కవిత్వం

బైరెడ్డి కృష్ణారెడ్డి కవిత్వం మనిషి జీవితంలో ఎదురయ్యే విషాద సన్నివేశాలను, ఆనందాన్ని, బాధ ను, ప్రేమను, వియోగాన్ని చాలా సహజ పద చిత్రాలను చిత్రీకరి స్తుంది. బైరెడ్డి కవితల శీర్షికలు చాలా సూచనాత్మకంగా ఉంటాయి. బైరెడ్డి కవిత్వం మొత్తం మీద ఒక సమగ్ర దృష్టితో చూస్తే, ఆయన కవిత్వంలోని శిల్పం, భాష, వస్తువు ఎంపిక, శీర్షికలు అన్నీ కలిసి ఒక సమగ్ర కవితా ప్రపంచాన్ని సృష్టించాయి

**తెలుగు** కవితా లోకానికి ఆర్తికవిగా సుపరిచితుడైన బైరెడ్డి కృష్ణారెడ్డి పుట్టింది 1954లో ఉమ్మడి నల్లగొండ జిల్లా సూర్యాపేట తాలూకా అనంతారం ఒక మధ్యతరగతి వ్యవసాయ కుటుంబంలో. చిన్నతనంలోనే అమ్మ చనిపోయింది. నాయినమ్మ, తాతలే అమ్మానాన్నలై పెంచారు. పదవ తరగతి వరకు సొంత వూరిలో మొదలైన చదువు కాకతీయ యూనివర్సిటీలో ఎంఏ ఇంగ్లీష్ లిటరేచర్ వరకు కొనసాగింది. పట్టుబట్టి ఇంగ్లీష్ లిటరేచర్ చదవడానికి తన హైస్కూల్ అధ్యాపకుడు కుందూరు వెంకటరెడ్డి స్ఫూర్తి అంటాడు కృష్ణారెడ్డి. 1980లో సూర్యాపేట గవర్నమెంట్ జూనియర్ కళాశాలలో లెక్చరర్‌గా చేరి నల్లగొండ నాగార్జున డిగ్రీ కాలేజీ నుండి 2012లో పదవీ విరమణ చేశారు.

తన సాహిత్య నేపథ్యానికొస్తే, తన సాహిత్య సృజనకు మూలాలు తన ఊరు, తన మట్టి, తన బాల్యం అంటాడు కృష్ణారెడ్డి. పనివాళ్ళతో కలసి ఎలగటి దుక్కుల్లో, బురద పొలాల్లో అరకలు దున్నుతున్నప్పుడు, తెల్లారగట్ల తండ్రితో కూడి మోట కొడుతున్నప్పుడు, సావాసగాళ్లతో కలిసి పశువులు కాస్తున్నప్పుడు తత్వాలు, రేలపాటలు, జానపదాలు అతనికి అలవోకగా ఒంటబట్టాయి. రాత్రిళ్ళు శార్దగాండ్ల భాగోతాలు, బైండ్లోల్ల కథలు, చిరుతల రామాయణాలు, కోలాట మాటలు, గొల్లసుద్దులు, సుట్టుకాముళ్ళు. శ్రీరామ నవమి రోజుల్లో అఖండం చుట్టు తిరుగుతూ చిరుతల భజనలల్లో సంకీర్తనలు ఆయన రక్తంలో నరనరాల్లో ఇంకిపోయాయి. తాత చెప్పిన బుర్రకథలు, పొలాల నాట్లప్పుడు ఆడవాళ్ళు ఆశువుగ కట్టి ఉయ్యాలపాటల్లో పరవశించిన బాల్యపు రోజులు తాజాగా ఆయన స్మృతిపథంలో మెదులుతూ వచ్చాయి. స్ఫూర్తి నింపుతూ వచ్చాయి. కృష్ణారెడ్డి తాత ఎండకాలం పగటివేళల్లో జనాల్ని చుట్టూ కూర్చోపెట్టుకొని భారతం, భాగవతం, రామాయణం గ్రంథాల నుంచి పద్యాలు ఎలిగెత్తి పాడుతూ వాటి అర్థాన్ని విడమర్చి చెప్పిన మాటలు ఆయన సాహిత్య, సాంస్కృతిక జీవితం పైన ప్రగాఢ ప్రభావాన్ని చూపాయి.

హైస్కూల్లో చదువుకుంటున్నప్పుడే రామాయణం బుర్రకథగా రాశాడు కృష్ణారెడ్డి. అట్లా, అడపాదడపా ఏవేవో రాస్తూ వొచ్చినా, సిసలైన కవిత్వ వ్యాసంగం మొదలయ్యింది ఎనభైలలో ఉద్యోగంలో చేరిన తరువాతే. ఓ ఇరవయ్యేళ్ళుగా రాస్తూ వొచ్చిన కవిత్వాన్ని 2000 సంవత్సరంలో 'ఆర్తి' అనే పేరుతో ప్రచురించారు. మిత్రుడు దామోదరరావు, ఇంకొందరు చేసిన సూచన మేరకు పరిచయ వాక్యాలు రాయండని ప్రముఖ సాహితీ శిఖరమైన సదాశివ గారికి పంపితే వారు చాలా హృద్యమైన ముందుమాట రాశారు. దానికి తోడు, తనకు అత్యంత గౌరవనీయ గురువు ప్రొఫెసర్ శ్రీలక్ష్మణ మూర్తి గారు ఆదే సంపుటికి రాసిన ప్రవేశిక కూడా కృష్ణారెడ్డి తరువాతి సాహిత్య ప్రస్థానానికి ఒక ప్రోత్సాహాన్ని, సాహసాన్ని ఇచ్చింది. 2002 నాటి "ఆర్తి" రెండో సంపుటిలో చేర్చిన 'వీడ్కోలునామా' అనే కవిత పైన ఉత్తరం ద్వారా పంపిన తన స్పందనను, ఆ సంపుటి ప్రచురణ కన్నా ముందే సదాశివ గారు ఆయన 'యాది' లో ఒక వ్యాసంగా ప్రచురించడం ద్వారా కృష్ణారెడ్డి తెలుగు కవితా చమక్కులు పాఠక లోకానికి విస్తృతంగా పరిచయం కావడానికి దోహదం అయింది. కృష్ణారెడ్డి రాసిన అన్ని కవితా సంపుటాలకు 'ఆర్తి' అనే పేరునే నిర్ధరించుకోడానికి కూడా సదాశివ గారే స్ఫూర్తి ప్రదాత అయ్యారు. ఆ క్రమంలో 2025 నవంబరులో ప్రచురించిన మరో కవితా సంపుటితో పాటు ఇప్పటి వరకు 'ఆర్తి' పేరుతో ఐదు సంపుటాలు వెలువరించారు. తన ఎం.ఏ. రోజుల జ్ఞాపకాలను పొందుపరుస్తూ రాయాలనుకున్న ప్రణాళిక కోసం చేసిన రచన క్రమక్రమంగా ఎనభై తొంభై పేజీల నిడివికి చేరుకుంది. తన క్లాస్మేట్స్ సలహా మేరకు దాన్ని కూడా The Unfading Unfold a memoir of the making of me పేరిట ఒక స్వతంత్ర గ్రంథంగా 'ఆర్తి' ఐదవ సంపుటితో పాటు వెలువరించాడు. కృష్ణారెడ్డి వైకం మహమ్మద్ బషీర్ లాంటి కొందరి కథల్ని అనువదించాడు. థామస్ గ్రే, జాన్ కీట్స్, పీబీ షెల్లీ, ఎమిలీ డికిన్సన్, మార్గరెట్ ఎట్వుడ్, మాయా ఏంజలోల కవితలకు తన అనువాదాల్ని ఎప్పటికప్పుడు తన కవితా సంపుటాల్లో చేర్చుతూ వొచ్చాడు.

మరికొందరు ఇంగ్లిష్ రచయితల బలమైన రచనలను అనువాదం ద్వారా తెలుగు సాహితీ ప్రియులకు అందించడం మీద దృష్టి సారించాలనేది కృష్ణారెడ్డి ప్రస్తుత మనోగతం. తను సృజించిన కవిత్వం విషయానికొస్తే, ఏదో ఒక సందర్భానికి పూనుకొని ప్రత్యేకంగా కవిత్వం రాసింది లేదు అంటాడు. ఒక కవిత ఒక కవిని తానే ఎంచుకొని తనను తాను ఆవిష్కరించుకుంటుందనేది ఆయన బలమైన నమ్మకం. ఈ అంశం మీద ఇప్పటికే కృష్ణారెడ్డి కవితా సంపుటాలకు రాసుకున్న ముందుమాటల్లో కొంత చర్చ లోతుగా చేశాడు. ఇక మీదటి తన కవిత్వ సృజన విషయానికొస్తే, పనిగట్టుకొని రాసే అలవాటు లేదు కనుక కవిత్వం దాని పని అది చూసుకుంటుంది అంటాడు.


రాసిన ప్రతి అక్షరంలోనూ ఒక ఆర్తి, ఆవేదన నిండి ఉండడం కృష్ణారెడ్డి కవిత్వం ప్రత్యేకత. ఆయనను సాహితీ లోకం ఆర్తి కవిగా గుర్తించడం వెనుక ఒక సహజమైన కారణం ఉంది. ఆయన చూసే ప్రతి సన్నివేశంలోనూ, తాకే ప్రతి అనుభూతిలోనూ ఒక లోతైన మానవీయ స్పందన ఉంటుంది. ఆ స్పందనే కవిత్వ రూపంగా మారి పాఠకుల గుండెల్లోకి చొచ్చుకుపోతుంది. ఇక్కడ ఎంపిక చేస్తున్న కొన్ని కవితలు ఉదాహరణకు మాత్రమే. వీలునామా, నాన్నా అమ్మనడిగి చెప్పు, సడి లేని గోస, వీలునామా, ఒక యోగి భాషించిన మౌనం, దిగంతంలో మిణుగురు మాయ, తుదిలేని దిగులు వంటివి ఆయన కవితా శక్తికి మచ్చుతునకలు. కృష్ణారెడ్డి కవిత్వంలో మృత్యువు ఒక భయానక సంఘటనగా కాకుండా, జీవితంలోంచి విడిపోయే ఒక సహజ ప్రక్రియగా కనిపిస్తుంది. 'వీలునామా' కవితలో "మెడల తాళిబొట్టు కాలివేళ్ళ మెట్టెలు / నుదుటి కుంకుమ బొట్టు ముంజేతి గాజులు / నేను పోయిన గాని అమె బతుకంత / నా గురుతుగా తోడుగా కడదాక మిగలాలె" అనే పంక్తుల్లో భర్త చనిపోయిన తర్వాత కూడా భార్య తనను విడరాని బంధంగా మిగలాలనే తపన కనిపిస్తుంది. ఇది మృత్యువు మీది విజయం కాకపోయినా, ప్రేమకు మృత్యువు లేదని చెప్పే ప్రయత్నం. ఈ కవిత కవి సంస్కరణ దృక్పథానికి కూడా తార్కాణం. మన సమాజంలో వితంతువుల పట్ల చూపించే దౌర్భాగ్యపు వైఖరిని ఆయన తన కవిత్వంలో ప్రశ్నించారు. "తెల్ల చీరలు వొద్దు ముండ గాజులు వొద్దు" అని స్పష్టంగా చెప్పడం ద్వారా ఒక కొత్త ఆలోచనను ముందుకు తెచ్చారు. ఇది కేవలం ఒక భర్త తన భార్య కోసం చేసే అభ్యర్థన మాత్రమే కాదు. సమాజంలోని వితంతువుల పట్ల అమానవీయంగా వ్యవహరించే సంప్రదాయాలపై ఒక తిరుగుబాటు కూడా.

'నాన్నా అమ్మనడిగి చెప్పు' కవితలో "అనంత వాయువుల్లో కలిసిపోయిన / అమ్మ అసువుల సాక్షిగా / అక్షరాలా ఒట్టేసుకున్నాను" అనే పంక్తులు తల్లిని కోల్పోయిన కొడుకు మనోవేదనకు అద్దం పడతాయి. అలాగే "మిన్ను విరిగి మీద పడ్డా / నాన్నా నీ మనసు నొప్పించవద్దని" అనే మాటల్లో తండ్రిని కాపాడుకోవాలనే తపన కనిపిస్తుంది. "అమ్మ తోడు ఎడబాసి / ఎండమావైన నైరాశ్యపు నిశీధిలో / క్షణాలు యుగాలుగా గడిపిన / మీ జీవితశేష కాలాగ్నికి / నేనేనూ ఆజ్యం పోసానని / నా అంతరాత్మ ఘోషిస్తున్నది" అనే వాక్యాలు పాఠకుల హృదయాన్ని కదిలిస్తాయి.

'సడి లేని గోస' దీర్ఘ కవిత గురించి రాస్తూ సాహితీవేత్తలు డాక్టర్ సుంకిరెడ్డి నారాయణరెడ్డి, మేరెడ్డి యాదగిరిరెడ్డి, కవి ఈ కవితలో మానవీయ బంధాలను చాలా గొప్పగా వ్యక్తీకరించారని అభిప్రాయపడ్డారు. సున్నిత మనస్కుడు కావడం వల్లే ఈ కవి ఇంతటి దుఃఖభరిత కవిత్వాన్ని రాయగలిగారని వారు ప్రశంసించారు.

బైరెడ్డి కృష్ణారెడ్డి కవిత్వంలోని ప్రత్యేకతలను అర్థం చేసుకోవాలంటే ఆయన శైలి, వస్తువు ఎంపిక, భాషా ప్రయోగాలు వంటి అంశాలను కొంత మేరకు అయినా పరిశీలించాలి. 'వీలునామా' కవితలో బైరెడ్డి గారి శైలిలోని పరిణామ క్రమాన్ని గమనించవచ్చు. ఇక్కడ కవి మరింత సంక్లిష్టమైన మానసిక స్థితిని వ్యక్తం చేశారు. ఆయన శైలిలోని ముఖ్య లక్షణం సంభాషణాత్మకత. తనతో తాను, తన ప్రియులతో సూటిగా, స్పష్టంగా ఉంటాయి. తాళి, కుంకుమ, గాజులు వంటి సంస్కృతిక చిహ్నాల ద్వారా ఆయన తన భావాలను మరింత ప్రభావవంతంగా చెప్పగలిగారు. ఈ కవితలో కవి వస్తువు ఎంపికలోని ప్రత్యేకత కనిపిస్తుంది.

బైరెడ్డి కృష్ణారెడ్డి గారి కవిత్వం మనిషి జీవితంలో ఎదురయ్యే విషాద సన్నివేశాలను, ఆనందాన్ని, బాధను, ప్రేమను, వియోగాన్ని చాలా సహజ పద చిత్రాలను చిత్రీకరిస్తుంది. బైరెడ్డి కవితల శీర్షికలు చాలా సూచనాత్మకంగా ఉంటాయి. బైరెడ్డి కవిత్వం మొత్తం మీద ఒక సమగ్ర దృష్టితో చూస్తే, ఆయన కవిత్వంలోని శిల్పం, భాష, వస్తువు ఎంపిక, శీర్షికలు అన్నీ కలిసి ఒక సమగ్ర కవితా ప్రపంచాన్ని సృష్టించాయి అని అర్థమవుతుంది. ఈ కవిత్వం మనిషిలోని సున్నితత్వాన్ని, మానవీయ విలువలను మేల్కొల్పేదిగా ఉంటుంది. బైరెడ్డి కృష్ణారెడ్డి తమ కవిత్వంలో మృత్యువును కూడా ఒక స్నేహితుడిలా, ఒక అనుభవంలా మన ముందు ఉంచారు. ఆయన రాసిన ప్రతి పదం, ప్రతి వాక్యం ఒక ఆర్తిని , ఒక సంవేదనను మోసుకొస్తుంది. అందుకే ఆయన్ని తెలుగు సాహిత్య లోకం 'ఆర్తి కవి'గా గుర్తించి గౌరవిస్తుంది.




..............................

డాక్టర్. కోలాహలం రామ్ కిశోర్
9849328496

# మహిళ చెస్ట్‌పై తాకడం, దుస్తులు లాగడం అత్యాచారమే : సుప్రీంకోర్టు

న్యూఢిల్లీ: మహిళ ఒంటిపైనున్న దుస్తులను లాగటం, ఆమె చెస్ట్‌పై తాకడం అత్యాచారమే అవుతుందని సుప్రీంకోర్టు స్పష్టంచేసింది. మహిళ దుస్తులు లాగడం, చెస్ట్‌పై తాకడం అత్యాచారం కిందకు రాదంటూ గతంలో అలహాబాద్ హైకోర్టు ఇచ్చిన తీర్పు తీవ్ర దుమారం రేపింది. దాంతో ఈ కేసును సుప్రీంకోర్టు సుమోటోగా తీసుకుని విచారణ జరిపింది. నిందితులకు అనుకూలంగా హైకోర్టు ఇచ్చిన తీర్పును కొట్టేసింది. కాగా, 2021 నవంబర్‌లో ఉత్తరప్రదేశ్‌లోని కస్‌గంజ్ ప్రాంతానికి చెందిన ఓ మహిళ, తన 11 ఏళ్ల (ఘటన జరిగే నాటికి) కుమార్తెతో కలిసి బంధువుల ఇంటి నుంచి తిరిగి వస్తుండగా.. అదే గ్రామానికి చెందిన ఇద్దరు యువకులు వారిని సమీపించి బాలికను ఇంటి దగ్గర దింపుతామని ద్విచక్ర వాహనంపై తీసుకెళ్లారు. మార్గమధ్యలో ఆమెను ఓ కల్వర్టు కిందకు తీసుకెళ్లే ప్రయత్నం చేశారు. ఆమెను అసభ్యంగా తాకారు. దుస్తులు లాగారు.దాంతో బాలిక అరుపులు విని చుట్టుపక్కల వాళ్లు అక్కడికి రావడంతో నిందితులు పరారయ్యారు. బాలిక ద్వారా విషయం తెలుసుకున్న కుటుంబసభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ కేసుపై విచారణ జరిపిన అలహాబాద్ హైకోర్టు.. మహిళ చెస్ట్‌పై తాకినంత మాత్రాన, దుస్తులు పట్టుకొని లాగినంత మాత్రాన దాన్ని అత్యాచార నేరంగా పరిగణించలేమంటూ కేసును కొట్టివేసింది. ఈ తీర్పుపై తీవ్ర విమర్శలు వచ్చాయి.ఇలాంటి తీర్పులతో సమాజంలోకి తప్పుడు సందేశం వెళ్లే అవకాశం ఉందని, సుప్రీంకోర్టు జోక్యం చేసుకోవాలని పలువురు డిమాండ్ చేశారు. దాంతో కేసును సుప్రీంకోర్టు సుమోటోగా విచారణకు తీసుకుంది. హైకోర్టు న్యాయమూర్తి వ్యాఖ్యలు ఏమాత్రం సున్నితమైనవి కావని, అమానవీయంగా ఉన్నాయని విచారం వ్యక్తంచేసింది. దీనిపై కేంద్ర సర్కారు, ఉత్తరప్రదేశ్ సర్కారు స్పందనలు తెలుసుకుని తాజా తీర్పు వెలువరించింది.



## ఎమ్మెల్యే నాగరాజు పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదు

-సోషల్ మీడియా మాజీ కో-ఆర్డినేటర్ అదుప మహేష్



వరంగల్ జిల్లా ప్రతినిధి: జనోదయ : వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ వారి కుటుంబంపై అనుచిత వాక్యాలు చేస్తే ఓరుకోమమని 14వ డివిజన్ ఎన్టీఆర్‌నగర్ గ్రామానికి చెందిన సోషల్ మీడియా రాష్ట్ర మాజీ కో ఆర్డినేటర్ అదుప మహేష్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బిజెపిలో ఉండి ఇటీవల బిఆర్ఎస్‌కు చేరు కున్న ఆరూరి రమేష్ మున్సిపల్ ఎన్నికల్లో వర్ధన్నపేటలో కాంగ్రెస్ మున్సిపల్ కార్పొరేషన్ చైర్మన్ ఎన్నిక కావడంతో బిఆర్ఎస్‌కు ఓర్వలేనితనం అని అన్నారు. వర్ధన్నపేట నియోజకవర్గంలో అభివృద్ధి పదంలో దూసుకెళ్తున్న ఎమ్మెల్యే నాగరాజు పై అసత్య ఆరోపణ చేస్తే ఉరుకోమని గత పది సంవత్సరాల బిఆర్ఎస్ ప్రభుత్వంలో గెస్ట్ హౌస్ లు అక్రమ సంపాదనలు భూ దందాలు ఎవరు చేశారో ప్రజలందరికీ తెలుసని అన్నారు. ఎమ్మెల్యే నాగరాజు కుటుంబంపై ఇంకోసారి మాటలు జారితే కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సహించేది లేదని అదుప మహేష్ అన్నారు.

## ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు



జనోదయ, మందమర్రి ఫిబ్రవరి 18: తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ జన్మదిన వేడుకలు బిఆర్ఎస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. మండలంలోని వెంకటాపూర్ గ్రామపంచాయతీలో వార్డ్ సభ్యులు వేల్పుల మహేశ్వరి – సాగర్ ల ఆధ్వర్యంలో మంగళవారం రాత్రి కెసిఆర్ జన్మదిన పురస్కరించుకుని కేకులు కట్ చేసి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ సెగ్గం వెంకటేష్ మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం రాజీలేని పోరాటాలు నిర్వహించి తెలంగాణ సాధించిన గొప్ప నాయకుడు కేసీఆర్ అని అన్నారు తొలి తెలంగాణ ముఖ్యమంత్రిగా రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వార్డ్ సభ్యులు కాసిపేట అశోక్, మాసు సంతోష్ , బిఆర్ఎస్ నాయకులు వేల్పుల చిరంజీవి, జూనేని నారాయణరావు, సిద్ధం వెంకటస్వామి, మెరుగు రమేష్, వేముల సతీష్, పెద్ది మల్లేష్, వేల్పుల రవి, వేల్పుల సాగర్, మెరుగు సాయి, పొన్నాల శ్రీకాంత్, పొన్నాల ముకుందంలు పాల్గొన్నారు.

# దూబే ధమాకా



### అర్ధసెంచరీతో విజృంభణ
### రాణించిన వరుణ్ చక్రవర్తి
### నెదర్లాండ్స్‌పై భారత్ విజయం

అహ్మదాబాద్: ప్రతిష్ఠాత్మక టీ20 ప్రపంచకప్‌లో డిఫెండింగ్ చాంపియన్ భారత్ వరుస విజయాల జోరు దిగ్విజయంగా కొనసాగుతున్నది. ఇప్పటికే సూపర్-8 బెర్తు దక్కించుకున్న సూర్యకుమార్ యాదవ్ సేన తమ ఆఖరి లీగ్ పోరులో అదరగొట్టింది. బుధవారం మొతెరా స్టేడియంలో జరిగిన గ్రూపు-ఏ మ్యాచ్‌లో టీమ్ఇండియా 17 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. తద్వారా టీ20 ప్రపంచకప్‌లో తమ వరుస విజయాల రికార్డును 12కు పెంచుకుంది.తొలుత టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న టీమ్ఇండియా..శివమ్ దూబే(31 బంతుల్లో 66, 4ఫోర్లు, 6సిక్స్‌లు) ధనాధన్ అర్ధసెంచరీతో నిర్ణీత 20 ఓవర్లలో 193/6 స్కోరు చేసింది. టాపార్డర్ బ్యాటర్లు అభిషేక్‌శర్మ(0) మరోమారు విఫలమైన వేళ మిడిల్‌లో దూబేతో పాటు హార్దిక్‌పాండ్యా(21 బంతుల్లో 30, 3 సిక్స్‌లు) రాణించడంతో భారత్ పోరాడే స్కోరు అందుకుంది. వాన్ బీక్(3/56), ఆర్యన్ దత్(2/19) రాణించారు. లక్ష్యఛేదనలో నెదర్లాండ్స్ అద్భుత పోరాటపటిమ కనబరిచింది. టీమ్ఇండియా బౌలింగ్ దాడిని సమర్థంగా నిలువరిస్తూ 194 పరుగుల ఛేదనలో 7 వికెట్లు కోల్పోయి 176 పరుగులు చేసింది. బాస్ డీ లిడె(33), లియాన్ కాచెట్(26) తుదికంటా పోరాడారు. వరుణ్ చక్రవర్తి(3/14) మూడు వికెట్లు తీయగా, బ్యాట్‌తో అదరగొట్టిన దూబే (2/35) బంతితోనూ ఆకట్టుకున్నాడు. ఆల్‌రౌండ్ ప్రదర్శనతో జట్టు విజయంలో కీలకంగా వ్యవహరించిన దూబేకు 'మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్' దక్కింది. ఈనెల 21 నుంచి సూపర్-8 పోరు మొదలుకానుంది. తమ తొలి పోరులో 22న దక్షిణాఫ్రికాతో భారత్ తలపడనుంది.టీమ్ఇండియా మరోమారు స్పిన్ బౌలింగ్‌లో ఘోరంగా తడబడింది. టాస్ గెలిచిన కెప్టెన్ సూర్యకుమార్ మరో ఆలోచన లేకుండా బ్యాటింగ్ వైపు మొగ్గు చూపాడు. మెగాటోర్నీ ముందు వరకు ప్రత్యర్థులకు దడపుట్టేలా బ్యాటింగ్ చేసిన అభిషేక్‌శర్మ ముచ్చటగా మూడోసారి సున్నా చుట్టాడు. భారత సంతతి స్పిన్నర్ ఆర్యన్ దత్ వేసిన ఇన్నింగ్స్ తొలి ఓవర్‌లోనే భారీ షాట్ ఆడబోయిన అభిషేక్ పరుగుల ఖాతా తెరువకుండానే నిరాశగా వెనుదిరిగాడు.దీంతో స్కోరుబోర్డుపై పరుగులు చేరకముందే టీమ్ఇండియా..అభిషేక్ వికెట్ కోల్పోయింది. ఈ తరుణంలో ఇన్‌ఫామ్ బ్యాటర్ ఇషాన్ కిషన్(18), హైదరాబాదీ తిలక్‌వర్మ(31) దూకుడుగా ఆడే ప్రయత్నం చేశారు. వాన్ బీక్ బౌలింగ్‌లో స్ట్రయిట్ సిక్స్‌తో తిలక్ తన ఉద్దేశమేంటో చెప్పకనే చెప్పాడు. మరో ఎండ్‌లో ఇషాన్ కూడా చెలరేగడంతో పరుగుల రాక మొదలైంది. ఇన్నింగ్స్ గాడిలో పడిందనుకున్న తరుణంలో బంతిపై నియంత్రణ కోల్పోయిన ఇషాన్ బ్యాట్‌తో వికెట్లను గిరాటేశాడు.దీంతో పవర్‌ప్లే ముగిసే సరికి టీమ్ఇండియా 2 వికెట్లు కోల్పోయి 51 పరుగులు చేసింది. తిలక్‌కు కెప్టెన్ సూర్యకుమార్ జత కలిశాడు. వీరిద్దరు ఆచితూచి ఆడుతూ సింగిల్స్‌తో స్ట్రయిక్ రొటేట్ చేశారు. బౌలింగ్ మార్పుగా వచ్చిన వాన్‌బీక్ బౌలింగ్‌లో భారీ షాట్ ఆడబోయిన తిలక్..బౌండరీ వద్ద వాండర్ మెర్వ్ సూపర్ క్యాచ్‌తో మూడో వెనుదిరుగడంతో 30 పరుగుల భాగస్వామ్యానికి బ్రేక్ పడింది. ఆ తర్వాత వచ్చిన దూబే క్రీజులో కుదురుకునేందుకు సమయం తీసుకుని ఆ తర్వాత తనదైన శైలిలో బ్యాటు ఝులిపించాడు. మందకోడిగా సాగుతున్న ఇన్నింగ్స్‌ను భారీ సిక్స్‌లతో హుషారు తెప్పించాడు. తన ట్రేడ్‌మార్క్ షాట్లతో విరుచుకుపడుతూ 25 బంతుల్లో అర్ధసెంచరీ మార్క్ అందుకున్నాడు. సూర్య ఔటైనా..హార్దిక్‌తో కలిసి కీలక ఇన్నింగ్స్ ఆడాడు. ఒక దశలో కనీసం 160 స్కోరు అయినా దాటుతుందా అన్న అంచనాలను తలకిందులు చేస్తూ టీమ్ఇండియాకు భారీ స్కోరు అందించడంతో కీలకమయ్యాడు. వాన్ బీక్ బౌలింగ్‌లో క్యాచ్ ఔట్‌తో ఐదో వికెట్‌కు 76 పరుగుల భాగస్వామ్యం ముగిసింది. లక్ష్యఛేదనలో డచ్ టీమ్ అద్భుత పోరాట పటిమ ప్రదర్శించింది. మెగాటోర్నీలో ఆఖరి మ్యాచ్ ఆడిన నెదర్లాండ్స్..ఒక రకంగా భారత్‌కు దీటైన పోటీనిచ్చింది. టీమ్ఇండియా బౌలింగ్‌కు పరీక్ష పెడుతూ కండ్లు చెదిరే రీతిలో షాట్లు ఆడింది. ఓపెనర్లు లెవిట్(24), మ్యాక్స్ వో డౌడ్(20) ఒకింత మెరుగైన శుభారంభాన్ని అందించారు.అయితే మిస్టరీ స్పిన్నర్ వరుణ్ ఎంట్రీతో ఇన్నింగ్స్ స్వరూపం మారిపోయింది. వరుణ్ బౌలింగ్‌ను అంచనా వేయలేకపోయిన డచ్ బ్యాటర్లు వికెట్లు సమర్పించుకున్నారు. అకెర్‌మన్(23), ఆర్యన్‌దత్(0)ను వరుస బంతుల్లో ఔట్ చేసిన వరుణ్..టీమ్ఇండియాను పోటీలోకి తీసుకొచ్చాడు. టోర్నీలో సూపర్-8 మ్యాచ్‌లను దృష్టిలో పెట్టుకుని కెప్టెన్ సూర్య పలు ప్రయోగాలు చేశాడు. దూబేను బౌలింగ్ దించగా డచ్ బ్యాటర్లు అంతే దీటుగా సమాధానమిచ్చారు. దూబేకు తోడు హార్దిక్, సుందర్ పెద్దగా ప్రభావం చూపించలేకపోయారు. ఆఖర్లో విజయానికి దగ్గరికి వచ్చిన డచ్ టీమ్ లక్ష్యాన్ని అందుకోలేకపోయింది.

## కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ

### ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్



జనోదయ :ఉమ్మడి ఆదిలాబాద్ : ముధోల్ మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ముధోల్ తానూర్ మండలాలలోని పలు గ్రామాలకు చెందిన 97 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను ముధోల్ శాసనసభ్యులు పవార్ రామారావు పటేల్ అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద మధ్యతరగతి కుటుంబాల ఆర్థిక భారం తగ్గించేందుకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తోందని తెలిపారు. అర్హులైన ప్రతి లబ్దిదారికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందేలా కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, లబ్ధిదారులు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ అరెస్ట్

### క్యాతనపల్లిలో హై టెన్షన్

**జనోదయ : మందమర్రి ఫిబ్రవరి 18:**

క్యాతనపల్లి మున్సిపాలిటీలో బుధవారం సైతం హై టెన్షన్ వాతావరణం కొనసాగుతుంది. గత మూడు రోజులుగా దాడులు పతి దాడులు, ఆందోళనలు, విమర్శలు ప్రతి విమర్శలతో రాష్ట్రవ్యాప్తంగా క్యాతనపల్లి మున్సిపాలిటీ ప్రాధాన్యతను సంతరించుకుంది. మంగళవారం మంత్రి వివేక్ కాన్వాయ్ పై బిఆర్ఎస్ శ్రేణులు రాళ్ల దాడి చేయగా, బందోబస్తు విధులకు ఆటంకం కలిగించడం, రాళ్ల దాడిలో కానిస్టేబుల్ రాకేష్‌కు తీవ్ర గాయాలు కాగా, పలువురు పోలీస్ సిబ్బందికి గాయాలు  అయ్యాయని దేవపూర్ ఎస్ఐ గంగారం ఇచ్చిన ఫిర్యాదు మేరకు మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్, బిఆర్ఎస్ నాయకులు మూల రాజిరెడ్డి, గొడిసెల రాజా రమేష్, దోమకొండ అనిల్, గాజుల చంద్ర కిరణ్, మేడిపల్లి సంపత్,గోగుల రవీందర్ రెడ్డి, రామిడి లక్ష్మీకాంత్, బండారి సూరిబాబు లపై ప్రభుత్వ ఉద్యోగుల విధులకు ఆటంకం కలిగించడం, దాడి చేయడం లాంటి పలు సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు. ఈ కేసులో బాల్క సుమన్, మూల  రాజిరెడ్డి, దోమకొండ అనిల్, రామిడి లక్ష్మీకాంత్ లను అదుపులోకి తీసుకోగా, మిగిలిన పరార్‌లో ఉన్నారని పోలీసులు తెలిపారు. ఉదయం నుండే పలువురిని అదుపులోకి తీసుకున్న పోలీసులు సాయంత్రం క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని బాల్క సుమన్ నివాసంలో ఆయనను అదుపులోకి తీసుకున్నారు. ఉదయం నుండే బాల్క సుమన్ ఇంటి చుట్టూ పోలీసులు చుట్టుముట్టి, ప్రహార నిర్వహించారు. సాయంత్రం బాల్క సుమన్ అరెస్ట్ కోసం కోసం పోలీసు అధికారులు, భారీ సిబ్బందితో సుమన్ నివాసానికి చేరుకోగా, పోలీసులను లోపలికి వెళ్లకుండా బిఆర్ఎస్ శ్రేణులు అడ్డుకున్నారు. అయినప్పటికీ పోలీసులు బలవంతంగా లోపలికి చొచ్చుకు వెళ్లి, పోలీసులకు సహకరించాల్సిందిగా బాల్క సుమన్‌ను కోరారు. తీవ్ర వాగ్వాదం అనంతరం పోలీసులకు  సుమన్ సహకరించకపోవడంతో ఆయనను బలవంతంగా అదుపులోకి తీసుకున్నారు. బాల్క సుమన్ అరెస్టుతో ఆగ్రహించిన బిఆర్ఎస్ శ్రేణులు పోలీసులు వెళ్లనీయకుండా అడ్డగించి, కాంగ్రెస్ పార్టీకి, మంత్రి వివేక్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అతి కష్టం మీద బాల్క సుమన్ ను పోలీస్ వాహనంలో తరలించారు. అనంతరం ఆయనను మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లి, వైద్య పరీక్షలు నిర్వహించి, తదనంతరం ఆయనను మంచిర్యాల కోర్టులో జడ్జి ఎదుట హాజరుపరచగా, కోర్టు ఆయనకు 14 రోజులు రిమాండ్ విధించింది. అనంతరం ఆయనను ఆదిలాబాద్ జైలుకు తరలించారు. కోర్టు సమీపంలో సైతం భారీ స్థాయిలో బిఆర్ఎస్ శ్రేణులు మోహరించి, సుమన్ మద్దతుగా, కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకంగా నినాదాలు చేయసాగారు.కోర్టు సమీపంలో ఉద్రిక్తత వాతావరణం చోటు చేసుకుంది.








# క్యాతనపల్లి బంద్ విజయవంతం

**జనోదయ, మందమర్రి ఫిబ్రవరి 18:**



క్యాతనపల్లి మున్సిపల్ కౌన్సిలర్ ప్రమాణస్వీకారం అనంతరం బిఆర్ఎస్, సిపిఐకి చెందిన మహిళా కౌన్సిలర్ల పై కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు అసభ్యంగా ప్రవర్తించారని, అదేవిధంగా మంత్రి వివేక్  ప్రోద్బలంతో ఎన్నికల అధికారులు మున్సిపల్ చైర్‌పర్సన్, వైస్ చైర్మన్ ఎన్నిక వాయిదా వేశారని, ప్రజాస్వామ్యాన్ని ఖూని చేసేలా ఎమ్మెల్యే వివేక్ అనైతికంగా మున్సిపల్ స్థానాన్ని కైవసం చేసుకునేందుకు యత్నిస్తున్నాడని ఆరోపిస్తూ బిఆర్ఎస్ ఆధ్వర్యంలో ఇచ్చిన క్యాతనపల్లి పట్టణ బంద్ పిలుపు బుధవారం పట్టణంలో విజయవంతం అయ్యింది. బంద్ నేపథ్యంలో క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని వర్తక, వ్యాపార, వాణిజ్య సంస్థలు, సముదాయాలు, పాఠశాలలు, కళాశాలలు స్వచ్ఛందంగా బంద్‌లో పాల్గొన్నాయి. బంద్ నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భారీగా పోలీసులు మోహరించి, గట్టి బందోబస్తు నిర్వహించారు. అదే విధంగా పలువురు బిఆర్ఎస్, సిపిఐ నేతలను ముందస్తు చర్యల్లో భాగంగా హౌస్ అరెస్టు చేయడంతో పాటు కొంతమందిని అరెస్టు చేశారు.

# తక్షణమే రిటైర్మెంట్ బెనిఫిట్స్ చెల్లించాలి

**సమగ్ర ఆరోగ్య పథకాన్ని వెంటనే అమలు చేయాలి**

**తెలంగాణ ఆల్ పెన్షనర్స్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ డిమాండ్**




**హైదరాబాద్: ఫిబ్రవరి 18 :** రిటైర్మెంట్ బెనిఫిట్స్ వెంటనే చెల్లించాలని తెలంగాణ ఆల్ పెన్షనర్స్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం ఇందిరాపార్కు వద్ద మహాధర్నా జరిగింది. మాజీ ఎమ్మెల్సీ నర్సిరెడ్డి, టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు చావ రవి, టీజీఈ జేఏసీ అధ్యక్షుడు మారెం జగదీశ్వర్, ప్రధాన కార్యదర్శి ఏలూరి శ్రీనివాసరావు, ఆల్ఇండియా ఈపీఎఫ్ పెన్షనర్స్ అసోసియేషన్ చైర్మన్ ఎంఎస్ రెడ్డి, మెడికల్ ఎంప్లాయీస్ రిటైర్డ్ అధ్యక్షుడు భరత్ సత్యనారాయణ, సీఐటీయూ రాష్ట్ర నాయకులు వెంకటేశ్, ఎంఎన్ రెడ్డి, నారాయణరెడ్డి, అశోక్, కృష్ణమూర్తి పాల్గొని మాట్లాడారు. తాము అధికారంలోకి వస్తే రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరిస్తామని ఇచ్చిన హామీని కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. పెండింగ్ బకాయిలు విడుదల చేయాలని కోరితే ప్రభుత్వం వద్ద డబ్బులు లేవని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పడం సిగ్గుచేటని విమర్శించారు. ఉద్యోగ, పెన్షనర్ల ఆరోగ్య భద్రతను ప్రభుత్వమే చూసుకోవాలని, ఇందు కోసం సమగ్ర ఆరోగ్య పథకాన్ని రూపొందించి అమలు చేయాలని డిమాండ్ చేశారు. అన్ని దవాఖానల్లో నగదు రహిత వైద్యం అందించాలని కోరారు. మహాధర్నాలో చంద్రమౌళి, జయరాం, ఎల్ అరుణ, డాక్టర్ స్వరాజ్‌కుమార్, బలరాం పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి

### కలెక్టర్ కుమార్ దీపక్

**జనోదయ :మంచిర్యాల**

మంచిర్యాల జిల్లాలో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం మంచిర్యాల జిల్లాలోని చెన్నూర్   మండలంలో గల ప్రభుత్వ డిగ్రీ కళాశాల నిర్మాణ పనులను సందర్శించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యారంగ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించి విద్యార్థులకు అవసరమైన సదుపాయాలు కల్పించి నాణ్యమైన విద్యను అందించే దిశగా చర్యలు తీసుకుంటుందని, ఈ క్రమంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల పనులను  వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. చెన్నూర్ పట్టణంలో చేపట్టిన పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణ పనులను పరిశీలించారు. స్థానిక ప్రజల సౌకర్యార్థం ప్రభుత్వం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఏర్పాటు చేస్తుందని, ప్రజలకు అందుబాటులో మెరుగైన వైద్య సేవలు అందించే దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అమృత్ 2.0 పథకం కింద పట్టణంలో చేపట్టి కొనసాగుతున్న నీటి ట్యాంకుల నిర్మాణ పనులను పరిశీలించి త్వరగా పూర్తిచేసే విధంగా పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం ప్రభుత్వ గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమ ఉన్నత పాఠశాల పరిశీలించి పనులను వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు.



# మిడ్‌మానేరు నీళ్లపైనే చి'వరి' ఆశ





మిడ్ మానేరు డ్యామ్ నిండా నీళ్లు

నీళ్లు వస్తాయనే ఆశతో యాసంగిలో వరి నాట్లు

పచ్చబడ్డ వేల ఎకరాల వరి పొలాలు

బావుల నీళ్లతో ఇప్పటి వరకు పొలాలకు పారకం

ఇప్పుడు చెరువుల్లో,బావుల్లో అడుగంటిప నీళ్లు

ఇక మిడ్ మానేర్ డ్యామ్ కాలువ నీళ్లు వస్తేనే పంటలు చేతికొచ్చేది

ప్రభుత్వం పట్టించుకునేనా?

**బొమ్మనపల్లి ఎల్లమ్మ గుడి దగ్గర డ్యామ్ కాలువలో "మేట వేసిన, కూడినపూడిక తొలగింపు పనులు పూర్తయినందున వెంటనే మిడ్ మానేర్ డ్యామ్ నీళ్లను సరఫరా చేసి సైదాపూర్ మండల గ్రామాల్లోని వరి పంట పొలాలకు నీరందించి ఆదుకోవాలని కోరుతున్నారు.**

**రైతులు వరి పంటలు పండిస్తేనే అన్నం తింటాము.మనుషులు జీవించడానికి ప్రతి రోజు అన్నం తినాలి. మనం తినే మరబియ్యాన్ని (మిల్లింగ్ రైస్)ఇచ్చే వరి పంటకు రోజు నీళ్లు కావాలి.గతంలో బావులు, బోరులు, చెరువుల నీళ్లతో వెసులుబాటును బట్టి పరిమితంగా వరి సాగు అయ్యేది.నీటి ప్రాజెక్టుల కాలువల నీళ్లు అందుబా టులోకి వచ్చిన తర్వాత వరి పంట సాగు పెరిగింది. హుస్నాబాద్ శాసనసభ, కరీంనగర్ లోక సభ నియోజక వర్గాలలోని సైదాపూర్మండల గ్రామాల రైతులు కూడా"మిడ్ మానేరు నీళ్లు" వస్తాయనే ఆశతో యాసంగిలో (రబీలో) వరి నాట్లు వేసినారు. మిడ్ మానేరు డ్యామ్ నిండా నీళ్లు కూడా ఉన్నవి.దానితో మిడ్ మానేర్ నీళ్లతో వరి పంటలు పండుతాయని రైతులు సంతోషంగా వరి నాట్లు వేశారు.ఇప్పటికే వేల ఎకరాల వరి పొలాలు పచ్చబడ్డవి. కలుపు కూడా తీశారు. చెరువు లు,బావుల నీళ్లతో ఇప్పటి వరకు గెంటుకుని వచ్చారు.ఇప్పుడు చెరువుల్లో , బావుల్లో నీళ్లు దగ్గర బడ్డాయి.బావుల్లో నీళ్ల ఊట తగ్గింది.ఇక మిడ్ మానేర్ డ్యామ్ కాలువ నీళ్లు వస్తేనే మా వరి పొలాలు చేతికి వస్తాయని రైతులు ఎదురు చూస్తున్నారు.**

రైతులు వరి పంటలు పండిస్తేనే అన్నం తింటాము. మనుషులు జీవించడానికి ప్రతి రోజు అన్నం తినాలి.మనం తినే మరబియ్యాన్ని (మిల్లింగ్ రైస్)ఇచ్చే వరి పంటకు రోజు నీళ్లు కావాలి.గతంలో బావులు,బోరులు, చెరువుల నీళ్లతో వెసులుబాటును బట్టి పరిమితంగా వరి సాగు అయ్యేది.నీటి ప్రాజెక్టుల కాలువల నీళ్లు అందుబాటులోకి వచ్చిన తర్వాత వరి పంట సాగు పెరిగింది. హుస్నాబాద్ శాసనసభ,కరీంనగర్ లోక సభ నియోజక వర్గాలలోని సైదాపూర్ మండల గ్రామాల రైతులు కూడా"మిడ్ మానేరు నీళ్లు" వస్తాయనే ఆశతో యాసంగిలో(రబీలో) వరి నాట్లు వేసినారు. మిడ్ మానేరు డ్యామ్ నిండా నీళ్లు కూడా ఉన్న వి.దానితో మిడ్ మానేర్ నీళ్లతో వరి పంటలు పండుతాయని రైతులు సంతోషంగా వరి నాట్లు వేశారు.ఇప్పటికే వేల ఎకరాల వరి పొలాలు పచ్చబడ్డవి. కలు పు కూడా తీశారు. చెరువులు, బావుల నీళ్లతో ఇప్పటి వరకు గెంటుకుని వచ్చారు.ఇప్పుడు చెరువులలో,బావులలో నీళ్లు దగ్గర బడ్డాయి.బావుల్లో నీళ్ల ఊట తగ్గింది.ఇక మిడ్ మానేర్ డ్యామ్ కాలువ నీళ్లు వస్తేనే మా వరి పొలాలు చేతికి వస్తాయని రైతులు ఎదురు చూస్తున్నారు.

తెలంగాణ వరప్రాదాయని శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్.గోదావరి నదీ జలాలు శ్రీరాంసాగర్ నిండిన పిదప మిగులు జలాలను కూడా కరువు ప్రాంతాల సాగు నీరుకు ఉపయోగించుకోవాలనే లక్ష్యంతో శ్రీరాంసాగర్ "ఫ్లడ్ ఫ్లో కెనాల్‌కు 1991లో అప్పటి ప్రధానమంత్రి పి.వి నర్సింహారావు శంకుస్థాపన చేశారు. నిజామాబాద్ జిల్లా, బాల్కొండ మండలం, మాప్కల్ గ్రామం నుండి గోదావరి నదీ జలాలను 130 కిలోమీటర్ల వరద కాలువ ద్వారా ప్రవహింప చేసి రాజన్న సిరిసిల్ల జిల్లా, బోయినపల్లి మండలం,మనువాడ గ్రామం దగ్గర మానేర్ నదిపై నిర్మాణమైన "మిడ్ మానేర్ డ్యామ్ "(ఎంఎండి) అలాగే కరీంనగర్ పక్కన ఉన్న'లోయర్ మానేర్ డ్యామ్(ఎల్ఎండి)లో నీళ్లు నింపడం జరుగుతుంది.2010 ఆగస్ట్ నుండి శ్రీరాంసాగర్ వరద కాలువ పూర్తి స్థాయిలో వినియోగం లోకి వచ్చింది.గోదావరి నదీ ప్రవాహా నీరును శ్రీరాంసాగర్ వరద కాలువ ద్వారా రోజుకు గరిష్ట స్థాయిలో "22,000 క్యూసెక్ ల నీటి(క్యూసెక్ అంటే?క్యూబిక్ ఫీట్ ఫర్ సెకండ్/సెకండ్ కు 28.317 లీటర్ల నీటి ప్రవాహం)ప్రవాహంతో రోజుకు రెండు టీఎంసీ (తౌసండ్ మిలియన్ క్యూబిక్ ఫీట్)ల నీటి చొప్పున 25 రోజులలో మిడ్ మానేర్ డ్యామ్‌లో 25.87 టీఎంసీల నీటిని,"లోయర్ మానేర్ డ్యామ్ లో 25 టీఎంసీల నీటిని నింపుకునే అవకాశం ఉంది.2025 అక్టోబర్ నాటికి కురిసిన భారీ వర్షాల వలన అన్ని ప్రాజెక్టులు నీటితో నిండినవి.అలాగే మిడ్ మానేర్ డ్యామ్,లోయర్ మానేర్ డ్యామ్‌లు కూడా నిండినవి.మిడ్ మానేర్ డ్యామ్ కుడి, ఎడమ కాలువల ద్వారా కరువు ప్రాంతాలైన హుస్నాబాద్, మానకొండూర్, చొప్పదండి, జనగాం,సిద్దిపేట,వరంగల్ మొదలగు నియోజకవర్గాల గ్రామాల్లోని దాదాపు లక్ష ఎకరాలకు సాగు నీరు సరఫరా అవుతుంది.



మిడ్ మానేర్ డ్యామ్ కుడి కాలువ 61.84 కిలోమీటర్ల దగ్గర ఇసుక మేటలను /పూడికను తొలగించిన దృశ్యం

2025 అక్టోబర్ 29 నాటి భారీ వర్షం కారణంగా "చిగురుమామిడి మండలం బొమ్మనపల్లి గ్రామ "ఊర చెరువు" భారీగా మత్తడి దూకింది.ఊర చెరువు రక్షణ గురించి కుడి,ఎడమల రెండు మత్తడులు ఉన్నవి. రెండు మత్తడుల నీళ్ల ప్రవాహంతో బొమ్మనపల్లి "ఎల్లమ్మ గుడి దగ్గర రెండు మత్తడుల కాలువల నీళ్ల ప్రవాహంతో భూమి కోతకు గురైన మట్టి మిడ్ మానేర్ డ్యామ్ కాలువలో కలిసే దగ్గర మేట వేసింది.అంటే డ్యామ్ కుడివైపు మెయిన్ కెనాల్ 61.84 కిలోమీటర్ దగ్గర మేట వేసింది. మట్టితో నిండింది.మిడ్ మానేర్ డ్యామ్ నీళ్ల కాలువ ప్రవాహం బంద్ అయింది.వాన కాలం కాబట్టి చెరువుల, బావుల నీళ్లతో వరి పొలాలు చేతికి వచ్చినవి.ఇప్పుడు కాలువ నీళ్లు పారుతేనే వరి పొలాలు పండుతాయని రైతులు చెప్పుచున్నారు. సైదాపూర్ మండలంలోని పలు గ్రామాలలోని 22,484 ఎకరాల సాగుకు మిడ్ మానేర్ డ్యామ్ నీళ్లు కేటాయించబడినవి.కాని నీటి పారుదల శాఖ ఇంజనీర్‌ల బాధ్యతా రాహిత్యంతో కాలువ నీళ్లు సక్రమంగా రాక ఇబ్బందులు పడుతున్నామని రైతులు చెప్పుచున్నారు.కాలువ నిర్మాణం సమయంలోనే ఇంజనీర్‌లు ఉద్దేశ్యపూర్వకంగానే తప్పు చేశారని రైతులు ఆరోపించుచున్నారు.ఎందుకంటే ? బొమ్మనపల్లి ఊర చెరువు మత్తడి నీళ్లు ప్రవహించే చెలుక ఒర్రెలకు(చిన్న పాటి నీళ్ల కాలువలు) అడ్డంగా మిడ్ మానేర్ డ్యామ్ నీళ్ల కాలువను నిర్మించారు.దానితో ప్రతి వర్ష కాలంలో బొమ్మనపల్లి ఊర చెరువు మత్తడి నీళ్లు నేరుగా డ్యామ్ కాలువలో కలిసే దగ్గర ఇసుక మేట వేస్తుంది.దానితో డ్యామ్ కాలువ నీళ్ల ప్రవాహం నిలిచిపోతుంది.అంతేకాకుండా ఊర చెరువుకు దిగువన గొలుసు కట్టు చెరువులుగా ఉన్న రాంచెరువు,రేకొండ చెరువులకు నీళ్లు పోవడం బంద్ అయినవి.అప్పటి నుండి రాంచెరువుకు కేవలం దారంకుంట నీళ్లే రావడం వలన రెండు ఊర్ల చెరువులకు నీళ్ల పడుబాటు తక్కువయిందని గ్రామస్థులు ఆవేదనకు గురవుతున్నారు. నీటి పారుదల శాఖ అధికారులు ఇప్పటికైనా బొమ్మనపల్లి ఊర చెరువు మత్తడి నీళ్లను రాంచెరువులోకి పోయే విధంగా డ్యామ్ కాలువ మీద సిమెంటు కాలువ (బ్రిడ్జి కాలువ) నిర్మించాలని సూచించుచున్నారు.లేదా ఇసుక మేటలు వేయకుండా సిమెంట్ ర్యాంప్‌లను నిర్మించాలని కోరుతున్నారు.అలాగే డ్యామ్ కాలువలను ఖరీఫ్,రబీ సీజన్లకు ముందు మే, డిసెంబర్ నెలలలో మరమ్మతులను,డీసిల్టింగ్ (ఇసుక మేటలను,పూడికను)పనులను పూర్తి చేసి నీటి సరఫరాను సులభతరం చేయాలని కోరుచున్నారు. మే మాసంలో,ఎండల తీవ్రత ఉన్నప్పుడు అప్ టెక్ కెనాల్స్(పిల్ల కాలువలు),మెయిన్ కెనాల్స్ (పెద్ద కాలువలు)లోని తుంగ, లొట్ట పీస్ చెట్లు,పిచ్చి జంగల్ ను అగ్నికి ఆహుతి చేసి పిచ్చి జంగల్‌ను సులువుగా నివారించుకోవచ్చని తెలుపుచున్నారు.ఇప్పుడు బొమ్మనపల్లి ఎల్లమ్మ గుడి దగ్గర డ్యామ్ కాలువలో "మేట వేసిన,కూడిన పూడిక తొలగింపు పనులు పూర్తయినందున వెంటనే మిడ్ మానేర్ డ్యామ్ నీళ్లను సరఫరా చేసి సైదాపూర్ మండల గ్రామాల్లోని వరి పంట పొలాలకు నీరందించి ఆదుకోవాలని కోరుతున్నారు.

......................

**మేరుగు రాజయ్య**
**సెల్ నంబర్**
**9441440791**

......................



# యువత క్షణికావేశంలో తొందరపాటు నిర్ణయాలు తీసుకోకండి

**యువతే దేశ ప్రగతికి మార్గ నిర్దేశకులుగా ఎదగాలి**

**రూరల్ సీఐ వెంకటరమణ**

**జనోదయ : డి. హీరేహాళ్ (రాయదుర్గం)**

నేటి బాలలే రేపటి భారత పౌరులుగా సమాజ నిర్మాణానికి పునాదులుగా ఆరంభించి యువత దేశ ప్రగతిని మార్చే మార్గదర్శకులుగా సమాజంలో తయారు కావాల్సిన యువత క్షణికావేశంలో తొందరపాటు నిర్ణయాల వల్ల తమ జీవితాలను బుగ్గిపాలు చేసుకుంటున్నారని రూరల్ సీఐ వెంకటరమణ అన్నారు ఈ మధ్యకాలంలో యువత చిన్న చిన్న కారణాలకి క్షణికావేశంతో ఆత్మహత్యలకు పాల్పడుతున్న సంఘటనలు పెరిగిపోతున్నాయి దీనిని అరికట్టే క్రమంలో భాగంగా రూరల్ సీఐ వెంకటరమణ రాయదుర్గం సర్కిల్ కార్యాలయం నందు పత్రిక సమావేశం ఏర్పాటు చేయడం జరిగినది. ఈ సందర్భంగా యువతకు సూచనలిస్తూ తల్లిదండ్రులు ఆరుగాలం కష్టపడుతూ తమ పిల్లలు మంచి విద్యను అందిస్తూ వారి జీవితాలను ఉన్నతంగా తీర్చిదిద్దాలన్న దృఢ సంకల్పంతో ఎన్నో కష్టాలను అనుభవిస్తున్నారని కానీ వారి కష్టానికి ఫలితంగా నేటి యువత తల్లిదండ్రులు కోప్పడ్డారని, ప్రేయసి మోసం చేసిందని, పరీక్షలలో ఫెయిల్ అయ్యామని, ఉద్యోగం సాధించలేకపోయాం అన్న ఇలా చిన్న చిన్న విషయాలకు ఆత్మహత్యలకు పాల్పడుతూ అర్ధాంతరంగా తను చాలించడం తల్లిదండ్రులకు కడుపుకోతతో క్షోభను మిగులుస్తున్నారని అన్నారు కావున యువత మనోధైర్యాన్ని కోల్పోకుండా జీవితంలో అన్ని ఒడిదుడుకులను ఎదుర్కొంటూ ముందుకు సాగాలని తద్వారా అనే జీవితంలో విజయం సాధించడం సాధ్యమవుతుందని అన్నారు. తమ తల్లిదండ్రుల కష్టానికి ఫలితంగా దేశం గర్వించదగ్గ వ్యక్తిగా తయారు కాబడి తమ కుటుంబానికి ఊరికి కీర్తి ప్రతిష్టలు తీసుకువచ్చే విధంగా యువత జీవితంలో ముందుకు సాగాలని ఈ సందర్భంగా అన్నారు.

